W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-6-2025

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రిని కలిసిన పొంగులేటి అనుచరులు

రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు వారి అనుచరులైన ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ,డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్ లు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు .




# అనుమతి లేకుండానే తరగతులు

## టీసీలు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

- రంగుల బ్రోచర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న వైనం
- అనుమతుల లేకుండానే అర్హతల బిల్డప్
- బ్రాండ్ పేరుతో దోపిడీ భద్రత లేని బడులు!
- పాఠశాలల పేర్ల పిచ్చి ప్రచారం ఫలితాల మాయాజాలం!

ఖమ్మం, మహా

విద్యారంగాన్ని ముద్దుబిడ్డలా కాపాడాల్సిన పాలకులు మౌనంగా ఉండగా, అనుమతులు లేకుండా విద్యా వ్యాపారాన్ని సాగిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల దుర్మార్గం జారిపోతోంది. బ్రాండ్ నేమ్, ఫలితాల ప్రచారం పేరుతో తల్లిదండ్రుల మనసులను మెదిపి, పిల్లల భవిష్యత్తును ఖతం చేసే దిశగా పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. కనీస అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుస్తుండగా, విద్యార్థులు, తల్లిదండ్రులు బాధలు అనుభవిస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, స్టడీ సర్టిఫికెట్ల విషయంలో విద్యార్థులు జీవితాంతం ఇబ్బందులు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ నిఘా లేకపోవడమే ఈ దోపిడీకి కారణమవుతోంది. అనుమతుల నిబంధనలను పట్టించుకోని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ నిర్వీర్యంగా వ్యవహరిస్తోంది.

### తల్లిదండ్రుల ఉక్కిరిబిక్కిరి

"మేమే ఫస్ట్" అనే గుగ్గిళ్ళ ప్రచారంతో ఆకర్షణీయమైన బ్రోచర్ల ద్వారా తల్లిదండ్రుల్ని మోసం చేస్తున్న పాఠశాలలు, ఫలితాల పేరుతో పబ్లిసిటీ చేసుకుంటున్నా, విద్యా ప్రమాణాల విషయంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. విద్యా ర్థులకు కనీస భద్రతా ఏర్పాట్లు లేవు. ఇబ్బందికర భవనాలు, తాత్కాలిక కార్యాలయాల్లోనే తరగతు లు నిర్వహిస్తున్నారు. పేరెంట్స్ వద్ద లక్షల్లో ఫీజులు వసూలు చేయడం గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతోంది.







## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### ఎస్పీ రోహిత్ రాజు

బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంఖుస్థాపన

**కూసుమంచి, జూన్ 6, మహా:** కూసుమంచి మండలం, లింగారంతండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదేశాలతో లింగారంతండా గ్రామ పంచాయతీ శివారు గన్యాతండా లో ఐదుగురు (5) లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లుళమంజూరు కాగా , ఆ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు "బానోతు రవి నాయక్ " మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లో పేద ప్రజలకు ఇల్లు ఇవ్వాలనే సంకల్పం తో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, గుగులోత్ లచ్చు నాయక్, మాజీ సర్పంచ్ బానోతు నాగేశ్వరావు, వడ్డయ్య రామూర్తి, గ్రామ అధ్యక్షుడు గుగులోతు వేణు,వి కిషన్,బాలాజీ, రాంబాబు, రామారావు,దీప్ల, శ్రీను, రమేష్, మంగత చెన్నేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కారు, ట్రాలీ ఢీకొని మహిళ మృతి

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో కారు, ఆటో ట్రాలీ ఢీకొని ఓ మహిళ మృతిచెందగా ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని అలియా తండా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా మధిరకు చెందిన అద్దంకి సాయి, మేకల సీతమ్మ, మంగమ్మలు ఆటో ట్రాలీలు ఇల్లెందు నుండి కారేపల్లి వైపు వస్తున్నారు. ఉసిరికాయలపల్లి నుండి భాగ్యనగర్ తండా చెందిన కారు కోట మైసమ్మ ఆర్చి వద్ద రోడ్డు పైకి వచ్చే క్రమంలో ఆటో ట్రాలీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మేకల సీతమ్మ(40) అక్కడికక్కడే మృతి చెందగా అద్దంకి సాయి, మంగమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను




స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై గోపి లు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బూత్ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

## రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి విజయారెడ్డి



**కూసుమంచి, జూన్ 6, మహా:** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర రావు ఆదేశాల మేరకు శుక్రవారం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం కార్యవర్గం సమావేశం కూసుమంచి మండల అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ11 సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో బూతు స్థాయి నుండి మండల స్థాయి, జిల్లాస్థాయి బిజెపి పార్టీ బలోపితానికి తగు ప్రణాళిక చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి విజయ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఆపరేషన్ సింధూరం వివిధ దళాలు గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు బి శంకర్ మండల ట్రెజర్ తాటికొండ రవి, మండల కార్యదర్శి భానోత్ శంకర్, మండల నాయకులు చిన్న రాములు, కొత్తగా నియమితులైన మండల కార్యవర్గ సభ్యులు బానోత్ వినోద్ కుమార్, ఆడెపు మధు, పోటు భద్రయ్య, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఖానాపురంలో బడిబాట కార్యక్రమం



**ముదిగొండ జూన్ 6 మాహా:** మండలపరిధిలో ఖానాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు కె రూప ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం శుక్రవారం గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులను తిరుగుతూ తల్లిదండ్రులను కలుస్తూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని విస్తృత ప్రచారం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు,మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ ఉచితంగా అందించి నాణ్యమైన విద్యను బోధించబడునని హెచ్ఎం రూప వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ భాస్కరరావు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వి సుజాత,గ్రామ పెద్దలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సోలార్ వీధి లైట్లకు మరమ్మత్తులు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు వద్ద గల ఆదివాసీగూడెంలో వలస ఆదివాసీలు నివాసం ఉంటున్నారు. ఆ గూడెంకు ఎలాంటి సౌకర్యాలు లేక చీకట్లోనే మగుతుండంతో రెండేళ్ల క్రితం అప్పటి కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు చొరవతో సింగరేణి జిఎం శాలెం రాజు రూ. 80 వేలతో పెద్ద సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఆ సోలార్ లైట్లు రెండు నెలలుగా వెలగకపోవడంతో ఆ విషయాన్ని ఆదివాసీలు వైరాలో ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావుకు తెలిపారు స్పందించిన ఎస్ఐ రామారావు కొత్తగూడెం సింగరేణి జిఎం షాలేంరాజు తో మాట్లాడి శుక్రవారం సోలార్ వీధి దీపాలకు కొత్త బాటరీలు, ఎల్ఈడి బల్బ్ లు ఏర్పాటు చేయించి మారమ్మత్తులు చేయించారు. ఆదివాసీల అభివృద్ధికి నిరంతరం తపించే ఎస్సై రామారావు వివిధ సేవా సంస్థలు అధికారులు సహకారంతో నిరంతర సేవ కార్యక్రమాలు చేస్తున్నారు ఎస్సైగా ఆయన పని చేసిన ప్రతి ప్రాంతంలోనూ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఎస్సై రామారావు సేవలను ప్రతి ఒక్కరు కొనియాడుతున్నారు.

## ఎస్సైగా కోట కోడెత్రాచు



**కారేపల్లి, మహా:** కారేపల్లి పోలీస్ స్టేషన్ రెండోవ ఎస్సై గా కోట కోడెత్రాచు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కోడెత్రాచు ఎస్సై గా పదోన్నతి పై కారేపల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చారు. గతంలో కారేపల్లి పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**కారేపల్లి, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని మహిళలకు మోసం చేశారన్నారు ఎన్నికల్లో అనే హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆశ చూపి ఎన్నో కోరీలు పెట్టి నేటి వరకు ఇచ్చిన హామీలు రుణమాఫీ చేయలేదన్నారు ఇలాగే పంట పెట్టుబడికి రైతు భరోసా కింద ఎకరాకు 15000 ఇస్తామని చెప్పి ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు 12,000 మాత్రమే ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పింది అని అన్నారు.

## టెక్నాలజీ రంగం వైపు ముందుకు సాగాలి



**కామేపల్లి, జూన్ 6 - మహా:** గ్రామాలలో ప్రజలు నూతన ఆధునికరణ సమాజంలో టెక్నాలజీ వినియోగం పై మక్కువ సాధించాలని, అందుకు వినియోగ దారులకు ఉత్తమ సేవలు అందించేందుకు సిఎస్సి విఎల్ఈ లు ముందుకు సాగాలని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో డీఐ సిఎస్ సీ కేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండి డిజిటల్ రంగంలో ఉత్తమ సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ హనుమంతరావు, బీసీసీబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ యాదవ్ పింజరమడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,ఐకెపి ఎపిఎం చైతన్యకుమార్ పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని 60వ డివిజన్లో 2బి హెచ్ సీ కాలనీలో నిర్మించిన నూతన అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక కార్పొరేటర్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీలు ముళ్లపూడి రహిత మార్గంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కేంద్రంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆయన, లోపాలుంటే వెంటనే తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే తల్లిదండ్రులతో ముఖాముఖీగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ప్రత్యేక ఆకర్షణగా, అంగన్వాడీలో చేర్చబోయే పిల్లలకు కమిషనర్ స్వయంగా అక్షరాభ్యాసం జరిపారు. వారికి స్వీట్లు తినిపించి, ఆశీర్వదించారు. పిల్లల అభివృద్ధికి సరైన వాతావరణం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.




# విద్యార్థుల్లారా రండి... సర్కారు బడిలో చేరండి

### ప్రభుత్వ బడికి పంపించండి.. మెరుగైనా విద్యను అందిస్తాం

**కూసుమంచి, జూన్ 6, మహా:** విద్యార్థుళ్ళారా రండీ.. ప్రభుత్వ పాఠశాలలో చేరండి అంటూ ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. జూన్ 6నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జీళ్ళచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి మోకులగుంజ బజార్, బొడ్రాయి బజార్ లో, చిన్న స్కూల్ ఏరియా లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ఈ సందర్భంగా హైస్కూల్, చిన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు తుమ్మా శ్రీనివాస్, హరిలాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు మనవి చేస్తున్నా.. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.. మీ పిల్లల భవిష్యత్ కు పూర్తి హామి ఇస్తాం..అర్హత కల్గిన ఉపాధ్యాయులు.. నాణ్యమైన విద్యాబోధన..క్రమశిక్షణ.. క్రీడా స్ఫూర్తి.. అన్ని సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరు చేరాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, నాణ్యమైన ఉచిత విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య,స్కూల్ ఎస్ఎంసీ మాజీ చైర్మన్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కళ్ళలో ఆనందం చూడడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం



**కామేపల్లి, మహా:** ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన రైతుల కళ్ళలో ఆనందం చూడడమే లక్ష్యంగా భావించి, రైతు సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు ఉపయోగపడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి,ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు అన్నారు.కామేపల్లి మండల రైతు కేంద్రంలో రైతు వేదిక నందు భూ భారతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా కామేపల్లి తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా రైతులకు భూమి విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా రైతులకు భూమిపై వారికి పూర్తి హక్కులు, కల్పించి వారు ప్రశాంతంగా బతకడమే లక్ష్యంగా ప్రభుత్వ ధ్యేయమని సూచించారు,రాష్ట్రంలో ఉన్న భూమి సమస్యల సత్వర న్యాయం శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సంచలనాత్మక నిర్ణయం తీసుకొని కొత్తగా ఈ భూభారతి పోర్టల్ ను ప్రజల్లోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి ఎండివో,రవీందర్, నాయకులు శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బాలు,చింటూ, దొడ్డిగర్ల సుందరం, గోపిరెడ్డి యడ్లపల్లి బాబు, బావ్ సింగ్ అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
7-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

## హామీలపై చేతులెత్తిన రేవంత్ రెడ్డి.. నిబద్ధత గల నాయకుడు లాలయ్య

**కారేపల్లి, మహా:** దేశంలో అధికారం కోసం బిజెపి విద్వేష బీజాలు నాటుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు విమర్శించారు. కారేపల్లి మండలం మాణిక్యారంలో సిపిఎం నాయకులు అమరజీవి రేపాకుల లాలయ్య వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. లాలయ్య స్మారక స్థూపాన్ని పీ.సోమయ్య ఆవిష్కరించగా పార్టీ పతాకాన్ని నున్న నాగేశ్వరరావు ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ సరిహద్దు వివాదాలు, దేశంలో ప్రజల మధ్య కుల, మత, ప్రాంత, భాష విద్వేషాలను పెంచుతుందన్నారు. దేశాన్ని ఆలీనా దేశ వ్యవస్థనుండి అగ్ర రాజ్యం అమెరికా కు జీ హుజూర్ అనే దశకు తీసుకొచ్చారని విమర్శించారు. ఉగ్రవాదుల ఏరివేతను అర్ధాంతరంగా నిలిపివేయించి దేశ అంతర్గత విషయాల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తల దూర్చిన ప్రధాని మోదీ నోరుమెదపటం లేదన్నారు. దిగుమతి సుంకాలు వేస్తున్న అమెరికాను పల్లెటత్తు మాట అనటం లేదన్నారు. దేశాన్ని అమెరికాకు తొత్తుగా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో రావడానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి చేతులు ఎత్తి వేశారన్నారు. రుణమాఫీ ఆగిందని, రైతు భరోసా నిలిచిపోయిందని మిగతా ఏ పథకాలు అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఆర్భాటంగా పథకాలు ప్రకటించడం తర్వాత నాన్చుడు ధోరణి అవలంబించడం పాలకులకు పరిపాటిగా మారిందని అన్నారు. అమరజీవి రేపాకుల లాలయ్య నిబద్ధతగల నాయకుడని కొనియాడారు నమ్మిన సిపిఐ(ఎం) సిద్ధాంతాన్ని కడవరకు ఆచరించి చూపి, నేటి తరానికి మార్గదర్శకుడుగా నిలిచారన్నారు మాణిక్యారం ప్రాంతంలో పార్టీ ప్రతిష్టతకు లాలయ్య కృషి మరువలేనిదన్నారు. అమరజీవి రేపాకుల లాలయ్య వర్ధంతి సందర్భంగా మాణిక్యారంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్తూపంను నాయకుల ఆవిష్కరించారు. సభాఅధ్యక్షులు వడ్డూరి వీరబాబు అధ్యక్షతన జరిగిన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయకులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా మారావు, కొండబోయిన ఉమావతి,పోతర్ల నాగేశ్వరరావు,కల్తీ రామచంద్రయ్య, పండగ కొండయ్య.కరపటి సీతారాములు, ఎండి ఇస్మాయిల్, గుర్రం వెంకటేశ్వర్లు,అజ్మీర శోభన్, యనమనగండ్ల రవిబాబు, సాగబోయిన ధనమ్మ,రేగళ్ల మంగయ్య,తలారి దేవప్రకాష్ పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**ఖమ్మం, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లిలో శ్రీశ్రీశ్రీపెద్దమ్మ దేవి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరయ్యారు. శ్రీశ్రీశ్రీపెద్దమ్మ దేవి, పెద్దిరాజు స్వామి వారి విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో ఈనెల 4వతేదీన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం డోలు,డప్పు వాయిద్యాలు, నృత్యాలు,వేద మంత్రాలు, వందలాది మంది హర్షధ్వానాల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర,మండలి డిప్యూటీ ఛైర్మన్ ప్రకాష్ లు తమ గోత్ర నామాలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, ప్రకాష్ లు మాట్లాడుతూ, గ్రామస్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పెద్దమ్మ తల్లి కరుణాకటాక్షాలు సూరిపల్లి వాసులపై ఎల్లప్పుడూ ఉండాలని,వానలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రవిచంద్ర,శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ప్రకాష్ లకు ఆలయ కమిటీ అధ్యక్షుడు దుండి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సింగారపు భాస్కర్ రాజు, కమిటీ సభ్యులు పిట్టల కొమ్మాలు,వేమ రమేష్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన గ్రామస్తులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

# మృతుల కుటుంబాలకు పొంగులేటి ఆర్థిక సహాయం అందజేత



**నేలకొండపల్లి, జూన్ 6 మహా:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగారం, మంగాపురం, రాయగూడెం, బుద్దారం, చెరువుమాధారం, బోదులబండ, సుర్దేపల్లి, రాజేశ్వరపురం, నేలకొండపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున 15 బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు మాట్లాడారు..మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, కుక్కల హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, యర్రబోయిన నర్సయ్య, మామిడి సుభద్ర, డి.సత్యనారాయణ, పృథ్వీ, చిట్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకుభూమి పూజలు



**నేలకొండపల్లి, జూన్ 6 మహా:** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నేలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా మొదటి విడతలో ఇస్లావత్ చందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి %శ్రీ1 శ్రీ2 శ్రీ%3 మంత్రి ఆదేశాలతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మంగాపురం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, భూక్య సీత నాయక్, గోబ్రియా నాయక్, మామిడి వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చిన్న నాయక్, తేజావత్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, జూన్ 6 మహా:** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మంద్రాజుపల్లి ప్రాథవిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు తొర్తి గురవయ్య సూచించారు. మండలం లోని మంద్రాజుపల్లి లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహం తో ఉన్నత చదవులు చదవాలని ఆకాంక్షించారు. ఉచితంగా దుస్తులు, పుస్తకాలతో పాటు మధ్యాహ్నం భోజనం ను అందిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని అన్నారు. ప్రవేట్ వద్దు...ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదంతో ప్రతీ ఒక్కరూ పాఠశాలలో చేరాలని సూచించారు. ఉపాధ్యాయులు నాగులు మీరా, అంగన్వాడీ టీచర్ సుజాత పాల్గొన్నారు.



మహా పత్రిక

# కాంగ్రెస్ హాయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది



**నేలకొండపల్లి, జూన్ 6 మహా:** కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు శుక్రవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్. శివ, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల హనుమంతరావు, మోర మల్లయ్య, కడియాల నరేష్, సుభాన్, ఐతనబోయిన శ్రీను, కొండబాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**చింతకాని, జూన్6 (మహా):** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాలలో భాగంగా చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా మాతృమూర్తి పేరిట మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా మత్కేపల్లి నామవరం గ్రామంలో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరిట మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తూ,పర్యావరణాన్ని కాపాడవలసిందిగా ఖమ్మం జిల్లా బిజెపి నాయకులు మందడపు సుబ్బారావు సూచించారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, నాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి గోదమంగయ్య, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ, మెట్టెల హేమంత్, బూత్ అధ్యక్షులు నర్సం శెట్టి కృష్ణయ్య, దేశన్ని గోపాలరావు,హరికృష్ణ నరేష్ వర్మ, బల్లి పిచ్చారావు వలమకొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకుభూమి పూజలు

**నెలకొండపల్లి, జూన్ 6 మహా:** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నేలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా మొదటి విడతలో ఇస్లావత్ చందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి %శ్రీ1 శ్రీ2 శ్రీ%3 మంత్రి ఆదేశాలతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మంగాపురం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, భూక్య సీత నాయక్, గోబ్రియా నాయక్, మామిడి వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చిన్న నాయక్, తేజావత్ కోటేశ్వరరావు,హౌసింగ్ ఏఈ, గ్రామ సెక్రెటరీ, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు చైతన్యం కల్పించాలి

## జిల్లా వైద్యాశాఖ అధికారి భాస్కర్ నాయక్

**టేకులపల్లి - మహా :** సులానగర్ ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో, ఆశా కార్యకర్తల శిక్షణ శిబిరం పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్, ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభమైన దృశ్యా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వీధులలో అమ్మే అపరిశుభ్రమైన ఆహారం నీరు తీసుకోవద్దని, పరిశుభ్రమైన ఆహారము నీరు తీసుకోవడం ద్వారా టైఫాయిడ్ వాంతులు విరోచనాలు కామెర్లు వంటి వ్యాధులను నిరోదించవచ్చని. దోమలు పుట్టకుండా ఉండడానికి నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించడం ప్రతి మంగళవారం శుక్రవారం విధిగా డ్రైడే కార్యక్రమాలు ప్రజలు స్వచ్ఛందంగా చేసుకునే విధంగా అలవాటు అలవాటు చేయాలని, గాలి ద్వారా ఒకరి నుంచి ఒకరికి సోకే కరోనా క్షయ ఫ్లూ వంటి వ్యాధులపై నిరంతరం అప్రమత్తం చేయాలని,30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ రక్తపోటు షుగర్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విధిగా చేయాలని, అవసరమైన వారికి వెంటనే చికిత్స అందించడానికి సహాయం చేయాలని. నూతన దంపతులకు తాత్కాలిక కుటుంబ పద్ధతులపై సురక్షిత గర్భస్రావాలపై అవగాహన కల్పించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేపించి గర్భస్రావాలు చేపించడం చట్ట వ్యతిరేకమని వీటిని ప్రోత్సహించిన వారు మరియు సహకరించిన వారు శిక్షార్హులని వారి పై క్రిమినల్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే మానసికంగా బలహీనంగా ఉండి ఒత్తిడిలో ఉన్నవారు, నిరాధారణకు గురై ఒంటరిగా ఉన్నవారు, ప్రేమ మరియు చదువుల్లో విఫలమైన వారు రకరకాల కారణాల తో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీటిని నిరోధించడానికి వీరికి కావాల్సిన మానసిక ధైర్యం సూచనలు సలహాలు మద్దతు ఇచ్చి జీవించాలి అనే భావనను పెంచడానికి తెలంగాణ టెలి మానస్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 14416 నెంబర్ పై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు వైద్య సిబ్బందిని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ సి డి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధు వరుణ్ స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లు పాయం శ్రీను పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జీతాల కోసం శానిటేషన్ కార్మికుల సమ్మె




**ఖమ్మం సిటీ, మహా :** ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, భద్రత, తోట పనివాళ్లు కలిపి మొత్తం 259 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు గత 2 రోజులుగా సమ్మెలో ఉన్నారు. వీరంతా గత 3 నెలలుగా వేతనం లేకుండా పనిచేస్తున్నామని వాపోతున్నారు. "మా కష్టాలు ఎవ్వరికీ కనిపించడం లేదు. రోజూ వేలాది మంది రోగులు వచ్చే ఆసుపత్రిలో పని చేస్తూ, మా జీతాల కోసం తలపోసుకోవాల్సి వస్తోంది. మే 16న మంత్రులు హామీ ఇచ్చారు, కానీ ఇప్పటివరకు అమలు కాలేదు" అని వారు పేర్కొన్నారు. వారిలో చాలా మంది మహిళలు. వారు ఇలా అంటున్నారు. "ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తాం. కానీ జీతం అడిగితే బెదిరింపులు వస్తున్నాయి. మున్సిపాలిటీ కార్మికులతో పనులు చేయిస్తున్నా, మమ్మల్ని విస్మరించారు. మేము చేసే శుభ్రత పనులు ఎంతో ముఖ్యం. కానీ గుర్తింపు లేదు." ఈ పరిస్థితి మారకపోతే జూన్ 9న వైద్య విద్యా శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట హైదరాబాద్‌లో పెద్ద ఆందోళన చేపడతామని కార్మికులు హెచ్చరిస్తున్నారు. సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల నాయకులు విక్రమ్, ఉపేందర్, రామయ్య, శ్రీను, జ్యోతి, అంబేద్కర్, షబ్బీర్, సుభద్ర, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మాగంటి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్ష

**ఖమ్మం సిటీ, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన బంధువును అడిగి తెలుసుకున్నారు. గోపీనాథ్ అనారోగ్యానికి గురై గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న గోపీనాథ్ కు అందిస్తున్న వైద్యం, చికిత్స గురించి ఆయన బంధువును అడిగి తెలుసుకున్నారు. గోపీనాథ్ కు మెరుగైన చికిత్స అందిస్తున్నామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీ రవిచంద్రకు వైద్య నిపుణులు వివరించారు. ఎమ్మెల్యే గోపీనాథ్ త్వరితగతిన కోలుకుని నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# క్యాబినెట్ సమావేశం సమస్యలపై చర్చ లేదు

## రాజీవ్ యువ వికాసం పథకం నష్టపోయింది

### ఖమ్మంలో బిఆర్ఎస్ నేతల ఆగ్రహం




**ఖమ్మం, మహా:** క్యాబినెట్ సమావేశం ప్రజల ఎదురుచూచిన ప్రధాన విషయాలపై చర్చ లేకపోవడంతో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆరు హామీలు, నిరుద్యోగ సమస్యలు, యువ వికాసం పథకం, పీఆర్సీ, స్కాలర్షిప్ వంటి కీలక అంశాలు చర్చకు తీసుకోలేదనీ తెలిపారు, శుక్రవారం ఖమ్మం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు."ప్రజలు ఆరు హామీలపై, నిరుద్యోగ సమస్యలపై సమాధానాలు ఆశిస్తున్నారు. కానీ ఈ సమావేశంలో ఈ విషయాలు మర్చిపోబడ్డాయి. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాం." రాజీవ్ యువ వికాసం పథకం పట్ల కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ పథకం ప్రారంభం కానూ విఫలం అయింది. లక్షల మందికి అనుకున్న సహాయం ఇవ్వలేదు," అని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల శ్రమదోపిడి, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి విషయాలపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొత్త యూనివర్సిటీకి విదేశీ పేరు పెట్టడం విషయంలో కూడా తీవ్ర విమర్శలు చేశారు. "తెలంగాణ అభిరుచికి సరిపోని నిర్ణయం," అని అభిప్రాయపడ్డారు. నేతలు ఈ విషయాలపై ప్రభుత్వం స్పందించి, ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు, గుండ్లపల్లి శేషగిరిరావు, సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మహమ్మద్ రసూల్, నాయకులు బంక మల్లయ్య, కోటి అనంత రాములు, ఉద్యమకారులు కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, దరిపెల్లి వీరబాబు, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ పాల్గొన్నారు.

# మెరుగైన విద్యకోసం ప్రభుత్వ పాఠశాలలే శ్రేష్ఠం

**దమ్మపేట ,జూన్ 6 మహా :** బడి ఈడు వచ్చిన విద్యార్థుల కు అత్యున్నత విద్యను అందించాలనే ముఖ్యోద్దేశ్యం తోనే ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని జడ్పిహెచ్ యస్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి అన్నారు. మండలకేంద్రానికి అతి సమీపంలో ఉన్న అర్బన్ కాలనీలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భం గా కాలనీలో వీదివీదిలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి విద్యార్థుల ను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా మెరుగైన విద్యాప్రమాణాలను నేడు ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్నాయని తెలిపారు. తెలుగు ,ఇంగ్లీషు మీడియంలలో చక్కని ప్రతిభా వంతులైన ఉపాయధ్యాయ బృందంతో ప్రతిరోజు విద్యను అందిస్తున్న ఘనత ప్రభుత్వ పాఠశాలల్లో ఉందన్నారు. అంతేగాక నేటి పోటి ప్రపంచంలో కంప్యూటర్ విద్య ఎంతో ఆవశ్యకత ను కలిగి ఉందని ,అందుకోసం ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం ,



విద్యార్థుల కు కంప్యూటర్ శిక్షణ అందించేఃదుకు ప్రావీణ్యం పొందిన ల్యాబ్ ఇన్చార్జి ఉన్నారని , ఏఐ తో పాటుగా ఆధునిక కోడింగ్ విద్యను నేర్పిస్తున్నామని హెచ్ ఏం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటుగా మద్యాహ్న భోజనం ,యూనిఫామ్ దుస్తులు , పాఠ్ర పుస్తకాలు , వంటివి ఉచితంగా అందజేయబడుతున్నాయని ప్రతి విద్యార్ధి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విదంగా విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామపెద్దలు , వివిద పార్టీ ల రాజకీయ నాయకులు ,సంఘ సంస్కర్తలు ,మేధావులు కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

FOLLOW: @ANNTELUGU
7-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఆన్‌లైన్ బెట్టింగ్లతో భవిష్యత్తు నిర్వీర్యం

## డ్రగ్స్ మాఫియా నుండి యువతను కాపాడాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామిరెడ్డి

**నెలకొండపల్లి, జూన్ 6 మహా:** గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్లతో యువత భవిష్యత్తు నిర్వీర్యమై పోతుందని డ్రగ్స్ మాఫియా బారిన పడకుండా యువతను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలే తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ డిమాండ్ చేశారు. డ్రగ్స్ మాఫియా నుండి యువతను రక్షించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత నెల 30వ తేదీన చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర గురువారం రాత్రి నేలకొండపల్లి మండలంలోని ముఠాపురం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం, ఐద్వా మండల కమిటీ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర బృందానికి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. మోటాపురంలో రాత్రి బస అనంతరం శుక్రవారం రాజేశ్వరపురం, చెన్నారం, మంద్రాజుపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, అనాసాగరం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో కొనసాగింది. యాత్ర బృందానికి యువతి, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు ఎదురేగి హారతులు పట్టి స్వాగతించారు. యువత మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ప్రభుత్వాలు వారికి కల్పించాల్సిన హక్కులు, బాధ్యతలపై యువత చేపట్టే సమరశీల పోరాటాలలో తామంతా సంఘీభావంగా అండగా ఉంటామంటూ నినదించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ పై కదం తొక్కుతూ, పదం పాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువతను చైతన్యవంతం చేస్తూ, యువశక్తిని మేల్కొల్పే స్ఫూర్తి యాత్రకు డివైఎఫ్ఐ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక అసమర్థ విధానాల ఫలితంగానే దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించాల్సిన యువశక్తి మాదకద్రవ్యాల మత్తులో నిర్వీరమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ మోసాల బారిన పడకుండా వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యతతో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. ఉన్నత చదువులను అభ్యసించిన వారి చదువులకు తగినట్లుగా పాలక ప్రభుత్వాలు ఉపాధి ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువత మద్యం, మాదక ద్రవ్యాలకు బానిసై విలువైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించే యువత శక్తి సామర్థ్యాలను గుర్తించాలని, వారికి అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నిరుద్యోగ భృతిని తక్షణమే అందించాలని కోరారు. సైకిల్ యాత్రలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే బషీరుద్దీన్, మద్దాల ప్రభాకర్, నేలకొండపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు రాసాల నవీన్, బొడ్డు మధు, సైకిల్ యాత్ర టీం మేనేజర్ సత్తెనపల్లి నవీన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సిఐటియు నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, ఇంటూరి అశోక్ మందడపు మురలీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, దుగ్గి నరసింహారావు, పెద్దిరాజు నరసయ్య గుగులోతు వీరు, కే.వి చారి, వల్లంచెట్ల భాస్కరరావు, ఏలూరి రామారావు పొట్ల నగేష్, కొలికపొంగు వెంకటనరసయ్య, కొరదల సీతారాములు, అంగడాల వెంకటప్పయ్య, సామల మల్లికార్జునరావు, మారుతి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి

## బడిబాట గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 6 (మహా): పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనవసరంగా డబ్బులు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం తల్లిదండ్రులకు లేదని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత వైద్య పరీక్షలు, అత్యున్నత విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయానికి విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని కలెక్టర్ అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించి, జూన్ 12 నాటికల్లా అన్ని రకాల పనులు పూర్తిచేసి పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కరకగూడెం తాసిల్దార్,జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, మండల సమాఖ్య సభ్యులు మరియు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇండోర్ లో జరిగిన జాతీయ విద్యా శాఖ కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం, మహా:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో గురువారం జరిగిన జాతీయ విద్యాశాఖ పరిధిలోని కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఎంపీ డాక్టర్ ప్రభ మల్లికార్జున్, రంజిత్ రంజన్ తో కలిసి చర్చించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పాల్గొన్న ఈ సదస్సులో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల విద్య, ఉన్నత విద్య లలో మాతృ భాషల ప్రాధాన్యం అధికంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా.. సంబంధిత కమిటీకి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందేలా.. మన బోధనా విధానం ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.





# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 6 (మనంప్రతినిధి):** బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు,అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా,సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు.ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్ధన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు,పోలీసుల పర్యవేక్షణ,నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి,చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు.ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని,చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్,తదితర సామజిక మాధ్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 నకు,స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు,ముస్లిం మత పెద్దలు,ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# అనుమతి లేకుండానే తరగతులు



**ఖమ్మం, మహా:** "విద్యారంగాన్ని ముద్దుబిడ్డలా కాపాడాల్సిన పాలకులు మౌనంగా ఉండగా, అనుమతులు లేకుండా విద్యా వ్యాపారాన్ని సాగిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల దుర్మార్గం జారిపోతోంది. బ్రాండ్ నేమ్, ఫలితాల ప్రచారం పేరుతో తల్లిదండ్రుల మనసులను మెదిపి, పిల్లల భవిష్యత్తును ఖతం చేసే దిశగా పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. కనీస అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుస్తుండగా, విద్యార్థులు, తల్లిదండ్రులు బాధలు అనుభవిస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, స్టడీ సర్టిఫికెట్ల విషయంలో విద్యార్థులు జీవితాంతం ఇబ్బందులు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ నిఘా లేకపోవడమే ఈ దోపిడీకి కారణమవుతోంది. అనుమతుల నిబంధనలను పట్టించుకోని యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ నిర్వీర్యంగా వ్యవహరిస్తోంది. ఖమ్మం జిల్లాలో పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రాథమిక స్థాయి వరకు మాత్రమే అనుమతులు పొందినప్పటికీ, పై తరగతులు కొనసాగిస్తూ విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఏడో తరగతివరకు అనుమతి ఉన్న పాఠశాలలు ఎనిమిది, తొమ్మిది, పదో తరగతులను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నాయి. ఫలితంగా పదో తరగతి విద్యార్థుల ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ల సమస్య తీవ్రంగా మారింది. ఓ పాఠశాలలో చదివి, మరో పాఠశాల ద్వారా ఎస్సెస్సీ పరీక్షలకు దరఖాస్తు చేయడం వల్ల విద్యార్థులు మూర్ఛపోతున్నారు. మెమోలు, టీసీలు, స్టడీ సర్టిఫికెట్లు వేరే వేరే పాఠశాలల నుంచి రావడంతో విద్యార్థుల భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారింది.

## ప్రభుత్వ శాఖలు కన్ఫ్యూజన్‌లోనో లేక కుంభకోణంలోనో?

ఇలాంటి స్కూళ్ల మీద చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు ఏకంగా ప్రశాంతంగా కూర్చొని చూస్తున్నారు. పలు చోట్ల స్థానిక విద్యాధికారులను స్కూల్ యాజమాన్యాలు మేనేజ్ చేస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నా, ఏదీ నిరూపితమవకుండా కాలయాపన చేస్తున్నారు. పర్మిషన్ ఒకచోట తీసుకొని మరోచోట స్కూల్ నడిపే వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అనుమతి గడువు ముగిసినా రీన్యువల్ చేయని స్కూళ్లూ కొనసాగుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

## ఫలితాల పేరు తమదంటూ మాయాజాలం

ప్రభుత్వ పాఠశాలల పేర్లతో విద్యార్థులు పరీక్షలకు హాజరైనా, ఫలితాల ప్రచారంలో కార్పొరేట్ స్కూళ్లు తమదేనంటూ ఊదరగొడుతున్నాయి. వాస్తవానికి టీసీ ఇచ్చే స్కూల్ ఒక్కటి, పరీక్ష ఫీజు చెల్లించే స్కూల్ మరొకటి. కానీ ఫలితాలు మాత్రం "మా స్కూల్ పాస్ రెష ్యో ఇదీ!" అంటూ ప్రచారం చేస్తున్న వ్యవహారం తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తోంది. ఇది విద్యారంగంలో తార్కికతను ఛిద్రం చేస్తున్న అభ్యుదయ వ్యతిరేక చర్యగా అభివర్ణించవచ్చు.

## విద్యార్థి సంఘాల ఆందోళనలు - ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రతి ఏడాది విద్యార్థి సంఘాలు పలు ఆందోళనలు చేపట్టినా, ప్రభుత్వం వాటిని తలపోకుండా వదిలేస్తోంది. విద్యా రంగం తీవ్రంగా కుంభకోణాల కందంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నా, అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదు. అనుమతులు లేని పాఠశాలల పని తీరుతో విద్యార్థులు, తల్లిదండ్రులు బలయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయనిపిస్తోంది.